పరిశుభ్రతతో వ్యాధులకు చెక్‌



బండ్లగూడలోని చర్చి వద్ద పారిశుద్ధ్య పనులను పర్యవేక్షిస్తున్న కమిషనర్‌

బండ్లగూడ: వ్యక్తిగత... పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకున్నప్పుడే వ్యాధులు ప్రబలకుండా పరిపూర్ణ ఆరోగ్య వంతులుగా ఉంటారని బండ్లగూడ జాగీర్‌ మున్సిపల్‌ కార్పొరేషన్‌ కమిషనర్‌ బి.శరత్‌చంద్ర పేర్కొన్నారు. బుధవారం కార్పొరేషన్‌ పరిధిలో కిస్మస్‌ వేడుకల సందర్భంగా చర్చిల వద్ద నిర్వహిస్తున్న పారిశుద్ధ్య పనులను ఆయన పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్‌ మాట్లాడుతూ... క్రిస్మస్‌ నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు, ఇబ్బందులు లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకున్నామన్నారు. కార్యక్రమంలో శానిటరీ జవాన్లు యాదగిరి, తౌఫిక్‌, రాము తదితరులు పాల్గొన్నారు.

'సండే ఈవినింగ్‌ టాక్‌'

రాయదుర్గం: బ్రహ్మకుమారీస్‌ సంస్థ ఆధ్వర్యంలో గచ్చిబౌలిలోని శాంతిసరోవర్‌లో ఆదివారం 'సండే ఈవినింగ్‌ టాక్‌' కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. సాయంత్రం 6.30 గంటలకు రాత్రి 8 గంటలకు నిర్వహిస్తారు.'లెస్‌ ఎఫర్ట్‌ అండ్‌ మోర్‌ రిజల్ట్‌ మేకింగ్‌–2025 ది ఇయర్‌ ఆఫ్‌ ట్రాన్స్‌ఫర్మేషన్‌' అనే అంశంపై న్యూజిలాండ్‌లో స్పిరిచువల్‌ టీచర్‌, ప్రొఫెషనల్‌ డెవలప్‌మెంట్‌ ట్రైనర్‌ జిలియన్‌సావర్స్‌ ప్రత్యేక ఉపన్యాసం చేస్తారు. మరిన్ని వివరాలకు ఫోన్‌ నెంబర్‌ 040–23001234లో సంప్రదించాలని నిర్వాహకులు సూచించారు.

మ్యాన్‌హోళ్ల మరమ్మతులకు శ్రీకారం

రాయదుర్గం: మ్యాన్‌హోళ్ల మరమ్మతులకు జలమండలి అధికారులు శ్రీకారం చుట్టారు. శేరిలింగంపల్లి సర్కిల్‌ పరిధిలోని పలు చోట్ల మ్యాన్‌హోళ్ల మరమ్మతు పనులను రాయదుర్గంలో ప్రారంభించారు. జలమండలి గచ్చిబౌలి మేనేజర్‌ బి. నరేందర్‌రెడ్డి పర్యవేక్షణలో ఈ పనులను ప్రారంభించారు. జలమండలి గచ్చిబౌలి సెక్షన్‌ పరిధిలోని అన్ని కాలనీలు,బస్తీలలో మ్యాన్‌హోళ్లను మరమ్మతు చేస్తామని తెలిపారు.

హోంమంత్రి అమిత్‌షాను సస్పెండ్‌ చేయాలి



అబిడ్స్‌: డాక్టర్‌ బీఆర్‌.అంబేడ్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోంమంత్రి అమిత్‌షాను పార్లమెంట్‌ నుంచి వెంటనే సస్పెండ్‌ చేయాలని గ్రేటర్‌ హైదరాబాద్‌ కాంగ్రెస్‌ ఉపాధ్యక్షుడు సుధీర్‌కుమార్‌ తివారి (గుల్లు మహారాజ్‌) అన్నారు. బుధవారం ధూల్‌పేట రహీంపురాలో అమిత్‌షాకు వ్యతిరేకంగా ప్లకార్డులతో ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్‌ బీఆర్‌.అంబేడ్కర్‌పై కేంద్ర హోంమంత్రి అమిత్‌షా అనుచిత వ్యాఖ్యలు చేయడం దురదృష్టకరమన్నారు. వెంటనే ఆయనపై కఠిన చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్‌ చేశారు. కార్యక్రమంలో లక్ష్మణ్‌ సింగ్‌, కైలాష్‌ సింగ్‌, రూపేష్‌ సింగ్‌, అక్షయ్‌ సింగ్‌ తదితరులు పాల్గొన్నారు.

వైభవం.. క్రిస్మస్‌ సంబురం

- వాడవాడలా సందడి చేసిన క్రైస్తవులు
- చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు
- క్రీస్తు జన్మ వృత్తాంతాన్ని వివరిస్తూ ఏర్పాట్లు
- పెద్ద ఎత్తున సేవాకార్యక్రమాలు



శంషాబాద్‌ ఎంబీ చర్చిలో...

రాజేంద్రనగర్‌: క్రిస్మస్‌ పర్వదిన వేడుకలను క్రైస్తవులు రాజేంద్రనగర్‌ నియోజకవర్గం పరిధిలో బుధవారం అంగరంగ వైభవంగా నిర్వహించుకున్నారు. మంగళవారం అర్ధరాత్రి నుంచే చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు, క్రీస్తు జనన నాటకాలను ప్రదర్శించారు. ఆయా ప్రాంతాల్లో నిర్వహించిన క్రిస్మస్‌ వేడుకల్లో ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. బుద్వేల్‌ టీచర్స్‌ కాలనీలో జరిగిన క్రిస్మస్‌ వేడుకల్లో మాజీ కౌన్సిలర్లు షరీఫ్‌, దయానంద్‌తో పాటు కాంగ్రెస్‌ పార్టీ నాయకుడు బండారి శంకర్‌, దళిత సంఘం నాయకుడు పంబల రాజు, టోని కుమార్‌ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేక్‌ కట్‌ చేసి చిన్నారులకు గిఫ్ట్‌లను అందజేశారు.

మైలార్‌దేవ్‌పల్లి డివిజన్‌లో..

మైలార్‌దేవ్‌పల్లి: క్రిస్మస్‌ వేడుకలు మైలార్‌దేవ్‌పల్లి డివిజన్‌ పరిధిలో బుధవారం ఘనంగా జరిగాయి. దుర్గానగర్‌, మైలార్‌దేవ్‌పల్లి, కాటేదాన్‌ తదితర ప్రాంతాల్లోని చర్చిలను వివిధ రకాల విద్యుత్‌ దీపాలు, రంగురంగుల పూలతో అందంగా ముస్తాబు చేశారు. పాస్టర్లు దైవసందేశాన్నిచ్చి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఏసు క్రీస్తు జనన, మరణ వృత్తాంతాలు, సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి.

- దుర్గానగర్‌లోని హెలోమ్‌గ్రేస్‌ గాస్పెల్‌ చర్చిలో క్రిస్మస్‌ వేడుకలు నిర్వహించారు. రాజేంద్రనగర్‌ నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జి తోకల శ్రీనివాస్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పాస్టర్‌ శ్రీకాంత్‌, పాస్టర్‌ పాల్‌దేవరాజ్‌, కస్తూరి ప్రసన్న, ఎస్‌.సాల్మన్‌, రాజేష్‌, దివాకర్‌, జానీ, విష్ణు, అభిషేక్‌ తదితరులు పాల్గొన్నారు.

శంషాబాద్‌ ఎంబీ చర్చిలో...

శంషాబాద్‌: మిషన్‌ కంపౌండ్‌ ఎంబీ చర్చిలో క్రిస్మస్‌ వేడుకలు ఘనంగా జరిగాయి. కాంగ్రెస్‌ పార్టీ పట్టణ అధ్యక్షుడు, కౌన్సిలర్‌ పి.సంజయ్‌యాదవ్‌ హాజరయ్యారు. మానవత్వమే ఏసు మార్గమని ఆయన పేర్కొన్నారు. డీసీసీ కార్యదర్శి బొబ్బిలి కిష్టయ్య, నేతలు మహ్మద్‌ నజీర్‌, పాల్సన్‌, నజ్ముద్దీన్‌, అభిషేక్‌ యాదవ్‌, మనోహర్‌ యాదవ్‌ తదితరులు పాల్గొన్నారు.

మణికొండ, నార్సింగిల పరిధిలో...

మణికొండ: మణికొండ, నార్సింగి మున్సిపాలిటీల పరిధిలో క్రిస్మస్‌ పర్వదినాన్ని ఘనంగా నిర్వహించారు. మణికొండ దిలైఫ్‌ చర్చి, మెథడిస్ట్‌ చర్చి, పుప్పాలగూడ, నార్సింగి, నెక్నాంపూర్‌, మంచిరేవుల, ఖానాపూర్‌ తదితర గ్రామాలలోని పలు చర్చిలలో క్రిస్మస్‌ కేక్‌లు కట్‌ చేసి ప్రత్యేక ప్రార్థనలను నిర్వహించారు. పలు చర్చిలలో నూతన సంవత్సరం కేలండర్‌లను ఆవిష్కరించారు. పెద్ద ఎత్తున అన్నదానం కార్యక్రమాలను నిర్వహించారు.



దుర్గానగర్‌ చర్చిలో ప్రార్థనలు నిర్వహిస్తున్న దృశ్యం




నార్సింగి చర్చిలో కేక్‌ కట్‌ చేస్తున్న మార్కెట్‌ కమిటీ చైర్మన్‌ వేణుగౌడ్‌



మణికొండ ది లైఫ్‌ చర్చిలో...

నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలి

గన్‌ఫౌండ్రీ: విద్యార్థులు నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలని మాస్టర్స్‌ గ్రూప్‌ ఆఫ్‌ స్కూల్స్‌ విద్యాసంస్థల ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు అన్నారు. బుధవారం రవీంద్రభారతిలో పాఠశాల వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులు నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలని సూచించారు. నాణ్యమైన విద్య, స్థిరమైన అభివృద్ధి అనే శీర్షికతో సాగిన చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. అనంతరం వివిధ విభాగాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్‌ మాధవి, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



విద్యార్థుల నృత్య ప్రదర్శన

వరద నీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు



యాకుత్‌పురా: వరద నీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకున్నామని ఇందులో భాగంగా నాలాల విస్తరణ, పూడిక తీత పనులు చేపట్టామని యాకుత్‌పురా ఎమ్మెల్యే జాఫర్‌ హుస్సేన్‌ మేరాజ్‌ అన్నారు. ఆదివారం ఆయన రెయిన్‌ బజార్‌ కార్పొరేటర్‌ మహ్మద్‌ వసీవుద్దీన్‌తో కలిసి యాకుత్‌పురా, అజ్మత్‌నగర్‌, లండన్‌ బ్రిడ్జి, యశ్రప్‌నగర్‌ ప్రాంతాల్లో పర్యటించారు. అక్కడ కొనసాగుతున్న నాలా పనులను పరిశీలించారు. స్థానిక సమస్యలపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి బస్తీల్లో పర్యటిస్తూ అవసరమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు. వర్షాలకు వరద నీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టామన్నారు. కార్యక్రమంలో మజ్లిస్‌ నాయకులు, పలువురు అధికారులు పాల్గొన్నారు.

ఆరాంఘర్‌ చౌరస్తాలో ఆటో స్టాండ్‌ ఏర్పాటుకు వినతి



ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్‌కు వినతి పత్రాన్నిస్తున్న నాయకులు

మైలార్‌దేవ్‌పల్లి: ఆరాంఘర్‌ చౌరస్తాలో ఆటో స్టాండ్‌ లేనందున ఆటో డ్రైవర్లు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని రంగారెడ్డి జిల్లా ట్రాన్స్‌ఫోర్ట్‌ వర్కర్స్‌ యూనియన్‌ కార్యదర్శి జాజాల రుద్ర కుమార్‌ అన్నారు. ఆటో కార్మికులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను పరిష్కరించాలని రాజేంద్రనగర్‌ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్‌ను కోరారు. ఈ మేరకు రాజేంద్రనగర్‌ మండల ట్రాన్స్‌ఫోర్ట్స్‌ వర్కర్స్‌ యూనియన్‌ కార్యదర్శి కాలే రాజు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రుద్రకుమార్‌ మాట్లాడుతూ... ఆరాంఘర్‌ నుంచి మెహిదీపట్నం బస్‌స్టాప్‌ రోడ్డులో సుమారు 50 మంది కార్మికులు ఆటోలు నడుపుతూ జీవనం సాగిస్తున్నారన్నారు. ఆరాంఘర్‌ చౌరస్తాలో ప్రయాణికుల రద్దీ పెరిగినందున అక్కడ ఆటోలు ఆపడం ఇబ్బందిగా మారిందన్నారు. చౌరస్తాలోని పిల్లర్‌ నెంబర్లు 319–320ల మధ్యలో ఉన్న ఖాళీ స్థలంలో కొందరు ద్విచక్ర వాహనాలను ఆపి వెళ్లిపోతున్నారన్నారు. ఆ స్థలంలో ఆటోలు పార్క్‌ చేసేందుకు అనుమతి ఇవ్వాలని ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేశారు. అయితే ఇందుకు ట్రాఫిక్‌ ఇన్‌స్పెక్టర్‌ సానుకూలంగా స్పందించి షరతులతో కూడిన అనుమతి ఇచ్చారన్నారు. ఒకవేళ రాబోయే రోజుల్లో ఆప్రాంతంలో గ్రీనరీ లేదా రోడ్డు డెవలప్‌మెంట్‌ అయితే ఆటోల అడ్డాను పక్కకు జరపాల్సి ఉంటుందని సూచించారన్నారు. ఈ విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లామన్నారు. ఆయన మున్సిపల్‌ కమిషనర్‌తో పాటు ట్రాఫిక్‌ పోలీస్‌ ఇన్‌స్పెక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడి అడ్డాను రెండు పిల్లర్ల మధ్యలో ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరామన్నారు. సీఐటీయూ ఆరాంఘర్‌ ఆటో యూనియన్‌ నాయకులు ఇమ్రాన్‌, శ్రీను, లతీఫ్‌, రజాక్‌, భాషా, నారాయణ, మూర్తినాయక్‌, ఈశ్వర్‌, రమేష్‌ తదితరులు పాల్గొన్నారు.

దినసరి కూలీలకు అండగా ఉంటాం



టోలిచౌకీ లేబర్‌ అడ్డా వద్ద కూలీలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కౌసర్‌

గోల్కొండ: లేబర్‌ అడ్డాల వద్ద కూలీలకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని కార్వాన్‌ ఎమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్‌ అన్నారు. బుధవారం ఆయన టోలిచౌకీ లేబర్‌ అడ్డాను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన అక్కడ ఉన్న కూలీలతో మాట్లాడారు. టోలిచౌకీ చౌరస్తా సుందరీకరణ పనులు పూర్తయిన వెంటనే లేబర్‌ అడ్డా వద్ద ఉండే కూలీల కోసం ప్రత్యేకంగా హెల్త్‌ పాయింట్‌ ఏర్పాటు చేయిస్తామనిన్నారు. వారికి స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. బల్దియా సహకారంతో చౌరస్తా వద్ద మరో ఉచిత భోజన కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటానన్నారు. ఇతర రాష్ట్రాల నుంచి వలస వచ్చిన వారికి స్థానిక కూలీల నుంచి ఇబ్బందులు కలగకుండా చూస్తానన్నారు. అవసరమైతే చౌరస్తా వద్ద పోలీసు ఔట్‌ పోస్టును ఏర్పాటు చేయిస్తానన్నారు. గతంలో చౌరస్తా వద్ద ఔట్‌పోస్టు ఉండేదని, అనివార్య కారణాల వల్ల పోలీసులు దానిని తొలగించారన్నారు. అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయడంతో పాటు కూలీలు నిర్భయంగా ఉండేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

సంక్రాంతి వేడుకలకు భారీ ఏర్పాట్లు



సంక్రాంతి మహోత్సవ ఆహ్వాన పత్రికను విడుదల చేస్తున్న ఆలయ ఈఓ తదితరులు

గోల్కొండ: నానల్‌నగర్‌ సాలర్‌జంగ్‌ కాలనీ తిరుపల్లి గడ్డలోని శ్రీ కోవెల రంగనాయక స్వామి దేవాలయంలో సంక్రాంతి వేడుకలను వైభవంగా నిర్వహించేందుకు భారీ ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ ఈఓ సి.వసంత అన్నారు. బుధవారం ఆలయ ప్రాంగణంలో ఆమె కమిటీ మాజీ సభ్యులు, భక్తులతో కలిసి సంక్రాంతి మహోత్సవ ఆహ్వాన పత్రికను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఈఓ మాట్లాడుతూ ఆలయానికి ఎన్నో విశిష్టతలు ఉన్నాయన్నారు. మహర్షులు లోక కల్యాణార్థం ఇక్కడ యాగాలు చేశారన్నారు. సప్త రుషుల యాగంతో ప్రసన్నుడైన శ్రీ రంగనాయక స్వామి వైశాక సుద్ధ చతుర్దశి రోజున జ్యోతి రూపంలో దర్శనం ఇచ్చినట్లు తెలిపారు. జ్యోతి కనిపించిన ప్రదేశంలోనే శ్రీ రంగనాయక స్వామి ప్రతిష్ఠాపన జరిగిందన్నారు. దశాబ్ధాలుగా ఆలయ ప్రాంగణంలో సంక్రాంతి వేడుకలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందన్నారు. జనవరి 13,14,15వ తేదీల్లో సంక్రాంతి వేడుకలు నిర్వహించనున్నట్లు తెలిపారు. వేడుకల్లో భాగంగా మహిళలకు ప్రత్యేకంగా రంగోళి పోటీలను నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో ఎం.నర్సింహ, సోమారపు జనార్ధన్‌, అశోక్‌కుమార్‌, ఎన్‌.శ్రీకాంత్‌, ప్రకాష్‌, తదితరులు పాల్గొన్నారు.

మహనీయుల బాటలో నడవాలి

- ఘనంగా వాజ్‌పేయి శత జయంతి
- నివాళులర్పించిన బీజేపీ శ్రేణులు
- ఆస్పత్రిలో రోగులకు పండ్ల పంపిణీ



కోకాపేటలో మున్సిపల్‌ కార్మికులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న బీజేపీ నేతలు



శంషాబాద్‌లోని ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

మైలార్‌దేవ్‌పల్లి: మహనీయులు చూపిన బాటలో నేటి యువత పయనించాలని రాజేంద్రనగర్‌ నియోజకవర్గ బీజేపీ పార్టీ ఇన్‌చార్జి తోకల శ్రీనివాస్‌రెడ్డి పిలుపునిచ్చారు. బీజేపీ కాటేదాన్‌ కార్యాలయంలో మాజీ ప్రధాని, భారతరత్న దివంగత అటల్‌ బిహారీ వాజ్‌పేయి శత జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన తోకల శ్రీనివాస్‌రెడ్డి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నేతలు బుచ్చిరెడ్డి, వెంకటరమణగుప్తా, నవారు మురళీధర్‌రెడ్డి, తలారి చిన్న, ఎన్‌.జగన్‌, వల్లూరి శ్రీనివాస్‌, ఎల్‌.వి.రెడ్డి, ఎన్ను శంకర్‌రెడ్డి, మోహన్‌, అనిల్‌రెడ్డి, నందు, చందు నాయక్‌ తదితరులు పాల్గొన్నారు.

అత్తాపూర్‌ డివిజన్‌ పరిధిలో...

అత్తాపూర్‌: దివంగత వాజ్‌పేయి శత జయంతిని అత్తాపూర్‌ డివిజన్‌ పరిధిలో ఘనంగా నిర్వహించా. బీజేపీ అత్తాపూర్‌ డివిజన్‌ అధ్యక్షుడు సాబాద విజయ్‌కుమార్‌ ఆధ్వర్యంలో హైదర్‌గూడ చౌరస్తా వద్ద సుపరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. అటల్‌ బిహారీ వాజ్‌పేయి చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. చేవెళ్ల పార్లమెంట్‌ నియోజకవర్గ కన్వీనర్‌ నారగూడెం మల్లారెడ్డి, రాజేంద్రనగర్‌ అసెంబ్లీ కన్వీనర్‌ పొన్నమోనీ మల్లేష్‌యాదవ్‌, నేతలు నల్లింగ్‌ రమేష్‌, రాచూరి రాజశేఖర్‌, జయానంద్‌రెడ్డి, కాకుళారం కృష్ణ, పొట్ట హరినాథ్‌, రావుల జగన్‌, శేఖర్‌, ముత్యంరెడ్డి, శ్రీశైలం, బీట్యాకారి సతీష్‌ తదితరులు పాల్గొన్నారు.

శంషాబాద్‌లో...

శంషాబాద్‌: దివంగత వాజ్‌పేయి జయంతిని శంషాబాద్‌లో బీజేపీ నేతలు ఘనంగా నిర్వహించారు. బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు చింతల నందకిశోర్‌ గుప్తా ఆధ్వర్యంలో లిమ్స్‌ ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. లిమ్స్‌ ఆస్పత్రి ఎండీ డాక్టర్‌ రామరాజు, బీజేపీ నాయకులు కె.ప్రశాంత్‌, మెట్టు రమేష్‌, బండి శ్రీను, శ్రవణ్‌ గోపి, జగన్‌, యాదగిరి, సాయి, సారథి, రాహుల్‌, చింటు పాల్గొన్నారు.

మణికొండ, నార్సింగి మున్సిపాలిటీల పరిధిలో...

మణికొండ: దివంగత వాజ్‌పేయి శత జయంతిని మణికొండ, నార్సింగి మున్సిపాలిటీల పరిధిలో బీజేపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. బీజేపీ నార్సింగి మున్సిపాలిటీ అధ్యక్షుడు సి.హెచ్‌.భిక్షపతి యాదవ్‌ ఆధ్వర్యంలో కోకాపేటలో మున్సిపల్‌ సిబ్బందికి దుప్పట్ల పంపిణీ, కమ్యూనిటీ హాల్‌ ఆవరణలో చెత్తను ఊడ్చి స్వచ్ఛభారత్‌ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. కోకాపేటలో నిర్వహించిన కార్యక్రమంలో ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు డి.లక్ష్మీనారాయణ, జిల్లా కిసాన్‌ మోర్చా ప్రధాన కార్యదర్శి నరసింహారెడ్డి, కార్యదర్శి ఎ.జైపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. మణికొండ మర్రిచెట్టు సర్కిల్‌లో పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు టి.అంజన్‌కుమార్‌గౌడ్‌, జిల్లా ఉపాధ్యక్షుడు, మణికొండ మున్సిపల్‌ వైస్‌ చైర్మన్‌ కె. నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ... వాజ్‌పేయి తన దూర దృష్టితో దేశానికి ఎంతో మేలు చేశారన్నారు. జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.రాఘవరెడ్డి, కౌన్సిలర్‌ శ్రీకాంత్‌స్వామి, నాయకులు బి.శివ, రవికాంత్‌రెడ్డి, నరసయ్యాచారి, కె.శ్రీనివాస్‌రెడ్డి, మధు, సుధాకర్‌రెడ్డి, హంసరాజు, ఆనంద్‌రావు, శివరాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉప్పర్‌పల్లిలో...


రాజేంద్రనగర్‌: బీజేపీ రాజేంద్రనగర్‌ డివిజన్‌ ప్రధాన కార్యదర్శి బండారి బాలకృష్ణ ఆధ్వర్యంలో వాజ్‌పేయి జయంతిని రాజేంద్రనగర్‌ డివిజన్‌ ఉప్పర్‌పల్లిలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా రంగారెడ్డి జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్‌, రాష్ట్ర యువ మోర్చా మాజీ కార్యదర్శి బొక్క బాల్‌రెడ్డి పాల్గొన్నారు. పార్టీ నియోజకవర్గ కన్వీనర్‌ పి.మల్లేష్‌ యాదవ్‌, రంగారెడ్డి జిల్లా కార్యదర్శి మొండ్ర కొమురయ్య, రంగారెడ్డి జిల్లా యువ మోర్చా ఉపాధ్యక్షుడు గోనె శ్రీకాంత్‌ రెడ్డి, సీనియర్‌ నాయకులు ఎస్‌.విట్టల్‌, ఎల్‌.వెంకటేశ్‌, మల్లేష్‌ చారి, పవన్‌ కుమార్‌, సాగర్‌, కరుణాకర్‌ గౌడ్‌ తదితరులు పాల్గొన్నారు.



మణికొండలో నివాళులర్పిస్తున్న నాయకులు



కాటేదాన్‌ బీజేపీ కార్యాలయంలో వాజ్‌పేయికి నివాళులర్పిస్తున్న నేతలు



హైదర్‌గూడ చౌరస్తాలో...

వృద్ధాశ్రమంలో పండ్ల పంపిణీ



దాదావాడి జైన్‌ మందిర్‌లో వృద్ధులకు పండ్లను పంపిణీ చేస్తున్న కావ్యరెడ్డి



దుప్పట్లు పంపిణీ చేస్తున్న గౌతమ్‌ రావు

గోల్కొండ: గుడిమల్కాపూర్‌లోని దాదావాడి జైన్‌ మందిర్‌లోని వృద్ధాశ్రమంలో బుధవారం కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి సతీమణి జి.కావ్యరెడ్డి వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె వృద్ధాశ్రమంలోని వృద్ధులను ఆప్యాయంగా పలకరించి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దాదావాడి జైన్‌ మందిర్‌ నిర్వాహకులు ఒంటరిగా వృద్ధాశ్రమంలో కాలం గడుపుతున్న వారికి తాము న్నామంటూ వారికి భరోసా ఇస్తున్నారన్నారు. యువత సేవా గుణం అలవర్చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పి.విజయానంద్‌, బీజేవైఎం నగర కార్యదర్శి దేవర వంశీ, బీజేపీ నగర కార్యదర్శి భుజేందర్‌, బీజేపీ మహిళా మోర్చా కన్వీనర్‌ రాణి, స్టేట్‌ కౌన్సిల్‌ మెంబర్‌ ఎస్‌.అనిల్‌కుమార్‌ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు దుప్పట్ల పంపిణీ

నాంపల్లి: దివంగత మాజీ ప్రధాని అటల్‌ బిహారీ వాజ్‌పేయి శత జయంతి వేడుకలను పురస్కరించుకుని బీజేపీ ఓబీసీ మోర్చా నగర శాఖ ప్రధాన కార్యదర్శి బి.ప్రకాష్‌ సింగ్‌ నేతృత్వంలో బుధవారం రెడ్‌హిల్స్‌ డివిజన్‌ పరిధిలోని చింతలబస్తీలో బల్దియా కార్మికులకు దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమానికి జిల్లా అధ్యక్షుడు ఎన్‌.గౌతమ్‌ రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అత్మకూరి కాంతికిరణ్‌, ఓబీసీ మోర్చా నగర శాఖ అధ్యక్షులు జి.వినోద్‌ కుమార్‌, డివిజన్‌ అధ్యక్షులు కొల్లూరు క్రాంతి తదితరులు పాల్గొన్నారు.